నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12




అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్, స్పీకర్ పోచారం, ఎమ్మెల్యే షిండే, జడ్పీ చైర్‌పర్సన్ శోభ, భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి

లోపలి పేజీల్లో

బాన్సువాడలో ప్రభం'జనం'

# రామన్నకు బ్రహ్మరథం

- లక్ష్మీపుత్రుడ్ని లక్ష మెజార్టీతో గెలిపించాలి
- ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు
- స్పీకర్‌పై ప్రశంసలు.. ప్రతిపక్షాలపై నిప్పులు
- రూ.135 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- కేటీఆర్ టూర్ సక్సెస్.. బీఆర్ఎస్‌లో జోష్

**బాన్సువాడ జనసంద్రమైంది.** జయహో రామన్న, జయ జయహో శీనన్న నినాదాలతో హోరెత్తింది. బుధవారం బాన్సువాడకు విచ్చేసిన మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పట్టణంలో చేపట్టిన రూ.135 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ఐటీ, పురపాలక శాఖ మంత్రి రామారావు ప్రారంభించారు. ఎలక్ట్రిక్ బగ్గీని నడుపుతూ బాన్సువాడ పురవీధుల్లో పర్యటించిన ఆయన.. ప్రజలు వేలాదిగా తరలివచ్చిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ సభాపతిపై ప్రశంసలు కురిపించారు. పది వేల కోట్లతో బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 11 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి పేదలకు అందించారని అభినందించారు. సీఎం కేసీఆర్ లక్ష్మీపుత్రుడిగా పిలుచుకునే పోచారం శ్రీనివాసరెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

– నిజామాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/బాన్సువాడ



**ఆత్మబంధువు పోచారం కావాల్నా.. రాబంధు కావాల్నా**

'బాన్సువాడ గతంలో ఎట్లుండే.. ఇప్పుడెట్లుంది. తొమ్మిదిన్నరేండ్లలో ఎంతగా బాగుపడిందో ప్రజలంతా ఆలోచించాలె. 24 గంటల కరెంట్ కావాలన్నోళ్లు పోచారానికి ఓటేయ్యాలి. ఇటు దిక్కు పోచారం రూపంలో రైతుబంధు ఉన్నడు. 24 గంటల కరెంట్, 73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చినోడు. అటు రేవంత్‌రెడ్డి రూపంలో రాబంధు ఉన్నడు. ఎవరు కావాల్నో ఆలోచన చేయాలి. ఇటు కన్నీళ్లు తుడిచే ఆత్మబంధువు. అటు చావకొట్టిన కాంగ్రెసోడు. ఎటు దిక్కున ఉండాలో ప్రజలు ఆలోచన చేయాలె. అభివృద్ధి వైపు నిలబడాలె.'

– మంత్రి కేటీఆర్





మంత్రి వేములకు గజమాలతో స్వాగతం పలుకుతున్న బాచన్‌పల్లి వాసులు

## శిలాఫలకాలను లెక్కించేందుకే ఐదేండ్లు కావాలె..

-8 లో..

## బట్టలూడదీసి కొడతాం

- అర్వింద్‌కు దమ్ముంటే ఆర్మూర్‌లో పోటీచేయాలి
- డిపాజిట్ కూడా దక్కదు
- పసుపుబోర్డు ఓ నాటకం
- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

-8 లో..

## 13,65,811

- తేలిన జిల్లా ఓటర్ల లెక్క
- పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ

IV లో..


